క్లుప్తంగా

ఏరువాకలో రైతన్న బిజీ



రాయపర్తి : మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని రాయపర్తి, ఇతర గ్రామాల్లో రైతులు ఏరువాక బాటలో బిజీ అయ్యారు. ఇప్పటికే పత్తి విత్తనాలను నాటేందుకు వ్యవసాయ క్షేత్రాలను సిద్ధం చేసుకున్నారు. తాజాగా ఎద్దుల నాగళ్లతో అచ్చు కట్టడంతోపాటు కూలీలతో పత్తి విత్తనాలు నాటిస్తూ రైతులు బిజీగా ఉన్నారు. దీంతో వ్యవసాయ క్షేత్రాల్లో పండగ వాతావరణం నెలకొంది.

పెద్దమ్మతల్లికి బోనాలు



ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌లో ఆదివాసీలు పెద్దమ్మతల్లికి శుక్రవారం ఘనంగా బోనాలు సమర్పించారు. తొలుత గ్రామంలోని ఆలయానికి మహిళలు బోనాలతో వెళ్లి పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, నాయకులు శ్రీనివాస్, వట్టం పెరుమన్న, నర్సయ్య, సారంగపాణి, ప్రవీణ్, మునేందర్, ఈసం నర్సయ్య పాల్గొన్నారు.

చెక్‌పోస్టు ఏర్పాటు

ఖానాపురం : ఈనెల 17న బక్రీద్ పండుగ ఉన్న నేపథ్యంలో మండల కేంద్ర శివారులో పోలీసులు చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్సై లక్ష్మారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ కుమారస్వామి చెక్‌పోస్టును ప్రారంభించి మాట్లాడారు. గోవుల అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని చెప్పారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నర్సంపేట : నర్సంపేట సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో నేడు (శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని స్థానిక డీఈ ఆర్.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

దుగ్గొండి : మరమ్మతుల నేపథ్యంలో మండలంలోని రేకంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో నేడు ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ప్రత్యూష ఒక ప్రకటనలో తెలిపారు.

నివాళి

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన కుండె సమ్మక్క (68) అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందగా ఆమె మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్య, నాయకులు నన్నెబోయిన రమేశ్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బియ్యం, సామగ్రి అందజేత

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన పల్లకొండ ఐలయ్య ఇటీవల వడదెబ్బతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఆదర్శ కాలనీవాసులు రూ.10 వేల విలువైన బియ్యం, సామగ్రి అందించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు ఇళ్ల సూరయ్య, గోడిశాల సురేందర్‌గౌడ్, కాలె రాములు, కోరె రవి, ముదురు రమేశ్, కంది నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన కుక్కల పిచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి సోల్జర్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు బియ్యం సాయంగా అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నందన బోయిన సాంబశివ, ఉపాధ్యక్షుడు ప్రభుదేవా, కార్యదర్శి వంశీ, కోశాధికారి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సోమరాజు, సలహాదార్లు ప్రవీణ్, రాజు, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ ప్రయోజనాలు కల్పించండి

నర్సంపేట : వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న వారికి కూడా ప్రయోజనాలు కల్పించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆమె ఆధ్వర్యంలోని బృందం మహిళా అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ వాకాటి కరుణను హైదరాబాద్‌లోని కార్యాలయంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేసింది. అనంతరం భారతి మాట్లాడారు. 1975 నుంచి విధులు నిర్వర్తించి రిటైర్ అవుతున్న టీచర్లకు లక్ష రూపాయలు, ఆయాలకు రూ.50 వేలు రిటైర్‌మెంట్ బెనిఫిట్ కింద చెల్లించనున్న క్రమంలో పెంచాలని, వేతనంలో సగం పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వైద్యుల్లేక పల్లె దవాఖానాలు వెలవెల

నల్లబెల్లి : వైద్యులు విధుల్లో లేక మండలంలోని పల్లె దవాఖానాలు వెలవెలబోతున్నాయి. వైద్యం అందక రోగులకు తిప్పలు తప్పడం లేదు. మండలంలోని నందిగామ, రేలకుంట, ముచ్చింపుల, గోవిందాపూర్, రాంపూర్, నారక్కపేట గ్రామాల్లోని ఆరోగ్య ఉపకేంద్రాలను గత ప్రభుత్వం పల్లె దవాఖానాలుగా మార్చి ఎంబీబీఎస్ వైద్యులను నియమించిన విషయం తెలిసిందే. రాంపూర్‌లో వైద్యుడు ఇటీవల ఉద్యోగానికి రాజీనామా చేశాడు. మిగతా ఐదు చోట్ల వైద్యులు ఉన్నా రోగులకు వైద్యం అందని దుస్థితి నెలకొంది.

మండలంలోని పల్లె దవాఖాలను 'సాక్షి' శుక్రవారం సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించింది. నారక్కపేటలో డాక్టర్ నవీన్ మేడపల్లి పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తుండడం కనిపించింది. నందిగామ, రేలకుంట, ముచ్చింపుల, గోవిందాపూర్ గ్రామాల్లోని పల్లె దావఖానాల్లో వైద్యులు విధుల్లో లేరు. సమాచారం కోసం ప్రయత్నించగా సిబ్బంది దాటవేత ధోరణి అవలంబించారు. దవాఖానాల్లో ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు మాత్రమే సేవలు అందిస్తున్నారు. వైద్యులు వారానికి మూడ్రోజులు ఆస్పత్రికి వస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.



ముచ్చింపులలోని పల్లె దవాఖాన



ఖాళీగా ఉన్న రేలకుంట వైద్యుడి కుర్చీ

విచారణ చేస్తాం

మండలంలోని పల్లె దవాఖానాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. గోవిందాపూర్ వైద్యుడు సెలవులో ఉన్నాడు. మిగతా ఆస్పత్రుల్లో వైద్యులు విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యం చేస్తున్న విషయం నా దృష్టికి రాలేదు. విచారణ చేస్తాం. వైద్యులు విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటాం. పల్లె దవాఖానాల్లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా కృషి చేస్తాం.

-ప్రకాశ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ, నర్సంపేట

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న ఎంపీపీ విజేందర్

చెన్నారావుపేట : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ బాదావత్ విజేందర్ స్పష్టం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో తొలుత విద్య, వైద్యం, ఐకేపీ, వ్యవసాయ, తదితర ప్రభుత్వ శాఖల వారీగా సమీక్షించారు. ఎంపీటీసీలు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈజీఎస్ కూలీలతో పంట కాల్వలను తీయించాలని వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి కోరారు. సమస్యలు తెలిపినా ప్రత్యేక అధికారి ఫణికుమార్, చెన్నారావుపేట ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శి సురేశ్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. పంచాయతీ సిబ్బందికి వేతనాలు సైతం సరిగా ఇవ్వడం లేదన్నారు. నర్సంపేట–తొర్రూరు, లింగగిరి–సూరిపల్లి, కోనాపురం–ఉప్పరపల్లి లింగాపురం మీదుగా ఆర్టీసీ బస్సులు నడపాలని సభ్యుల సూచన మేరకు తీర్మాణించారు. అనంతరం ఎంపీపీ విజేందర్ అధికారులను, ప్రజాప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. మండలంలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఎంపీడీఓ గోవిందరావు మాట్లాడుతూ అధికారులు విధినిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. సమావేశంలో జెడ్పీటీసీ బానోతు పత్తినాయక్, తహసీల్దార్ ఫణికుమార్, మిషన్ భగీరథ ఇంట్రా నర్సంపేట ఇన్‌చార్జ్ డీఈ డీఈ మంగీలాల్, డాక్టర్ సరోజ, ఎంఈఓ రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

'మీ సేవ'ల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

● ఈడీఎం రాజ్‌కుమార్

నర్సంపేట : మీసేవ కేంద్రాల్లో నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఈడీఎం రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. పట్టణంలోని మీ సేవ కేంద్రాలను అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. రేట్ల పటిక, లోగోలు, కాల్ సెంటర్ నంబర్, ఇతర వివరాల ఏర్పాటును పరిశీలించారు. అనంతరం ఈడీఎం రాజ్‌కుమార్ మాట్లాడారు. నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలను అమలు చేయాలని చెప్పారు. మీ సేవ కేంద్రాలను ప్రభుత్వం అనుమతించిన ప్రదేశాల్లో నిర్వహించాలని తెలిపారు. మరో ప్రదేశానికి మార్చితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. అధికంగా డబ్బు వసూలు చేస్తే ప్రజలు ఫిర్యాదు చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌టీఎస్ ఈఎం యుగేందర్, టీఎస్ ఆన్‌లైన్ డీఎం రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.



తనిఖీ చేస్తున్న రాజ్‌కుమార్, అధికారులు

అభినందన

రాయపర్తి (వర్ధన్నపేట) : వరంగల్ ఎంపీగా గెలిచిన నేపథ్యంలో కడియం కావ్యకు, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి శుక్రవారం పలువురు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, నాయకుడు కందిక ఎల్లస్వామి, వర్ధన్నపేట నియోజకవర్గంలోని పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ నర్సింహస్వామితోపాటు వైద్యులు రాజ్‌కుమార్, మానసరెడ్డి, సిబ్బంది శుక్రవారం పుష్పగుచ్ఛం అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



నర్సంపేట : పిల్లలతో మాట్లాడుతున్న టీచర్లు

నర్సంపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పట్టణంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్ హెచ్ఎం కొర్ర సారయ్య తెలిపారు. పట్టణంలోని 19వ వార్డులో శుక్రవారం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 50 మంది విద్యార్థులకు ప్రభుత్వ స్కూల్‌లో ఉచితంగా పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్ లభిస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్.రమేశ్‌కుమార్, శాన ఉమ మహేశ్వర్, డి.రమేశ్, అబేదా తంసం పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని గోపనపల్లి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు జె.లింగమూర్తి, టి.పూర్ణచందర్‌రావు మాట్లాడారు. ప్రభుత్వ స్కూళ్లలో లభిస్తున్న సదుపాయాలను వివరించారు. కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ కల్యాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అబ్దుల్ గఫార్, ప్రణయ్‌కుమార్, వాసవి, దామోదర్, రమేశ్, కరుణాకర్, ఫరీద్, శ్వేత, సదానందం, శ్రీధర్, అంగన్‌వాడీ టీచర్ ఉపేంద్ర పాల్గొన్నారు.

ఇస్లావత్‌తండాలో..

మండలంలోని ఇస్లావత్‌తండాలో బడిబాట నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్లావత్ రమేశ్‌నాయక్, హెచ్ఎం మోసిన్ పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించగా జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సుభాష్ మాట్లాడారు. తొలుత ఆయన హైస్కూల్‌ను సందర్శించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బడి బయట ఉన్న ప్రతి విద్యార్థిని బడిలో చేర్పించాల్సిన బాధ్యత గ్రామస్తులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుశీల, సంధ్య, కరుణ, రజిని, అహ్మద్, మహేశ్, వీరభద్రయ్య పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని సూచించారు. మండల వ్యాప్తంగా 18 మంది విద్యార్థులను కొత్తగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు చేర్పించారు.

'స్థానిక' ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం

● బీజేపీ జిల్లా నాయకుడు రాణాప్రతాప్‌రెడ్డి

నర్సంపేట : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ యువతకు ప్రాధాన్యత ఇవ్వనుందని ఆ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని మూడో వార్డు పరిధిలోని వల్లభ్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం బీజేపీలో చేరగా వారికి ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో యువతకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. సేవా దృక్పథం కలిగిన యువతను ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తామని వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, మహబూబాబాద్ పార్లమెంటు కోకన్వీనర్ కట్ల రాంచందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు, 4వ వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు, 3వ వార్డు కౌన్సిలర్ భానోతు వీరన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, యువ మోర్చా నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొంకీస విఘేష్ గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షులు నాగేందర్, ఠాకూర్ ప్రతిక్ష సింగ్, చిలువేరు అన్వేశ్, కుసుమ భవానీ శంకర్, నర్సంపేట సోషల్ మీడియా ఇన్‌చార్జ్ సామల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కండువాలు కప్పుతున్న రాణాప్రతాప్‌రెడ్డి

నేలవాలిన భారీ వృక్షం



నర్సంపేట రూరల్ : గాలివాన బీభత్సానికి మాదన్నపేట చెరువుకట్టపై భారీ వృక్షం నేలవాలింది. దీంతో నర్సంపేట మండలంలోని పలు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్థానికులు, అధికారులు చెట్టును తొలగించడంతో రాకపోకలు ప్రారంభమయ్యాయి. గురువారం రాత్రి కురిసిన వర్షాలకు పలు గ్రామాల్లో ఇంటి పైకప్పులు, చెట్లు సైతం నేలవాలాయి.

రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షుడు రాజిరెడ్డి

రాయపర్తి : మండలంలోని మైలారంలో రెడ్డి సంఘం కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పరుపాటి రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా తుమ్మ భూపాల్‌రెడ్డి, కార్యదర్శిగా ఈదుల కంటి మహేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా కాంతాల మహిపాల్‌రెడ్డి, కోశాధికారిగా పరుపాటి రాజేందర్‌రెడ్డి, సహ కోశాధికారిగా పరుపాటి కిరణ్‌కుమార్‌రెడ్డి, సమాచార ప్రతినిధిగా లేతాకుల మహేందర్‌రెడ్డి, గౌరవ సలహాదార్లుగా లేతాకుల రంగారెడ్డి, లేతాకుల సుధాకర్‌రెడ్డి, బొమ్మినేని రాజిరెడ్డి, సభ్యులుగా సంధి వంశీధర్‌రెడ్డి, బొమ్మినేని రవీందర్‌రెడ్డి, పరుపాటి యాకూబ్‌రెడ్డి, ఈరెడ్డి శేఖర్‌రెడ్డి, వెల్మకంటి మహేందర్‌రెడ్డి, తాళ్ల సందీప్‌రెడ్డి, తాళ్ల మహబూబ్‌రెడ్డి, లేతాకుల సురేందర్‌రెడ్డి ఎన్నికయ్యారు.

హమాలీల కూలి ఒప్పందంలో నిర్లక్ష్యం

నర్సంపేట : గడువు ముగిసినా సివిల్ సప్లై హమాలీల కూలి రేట్ల ఒప్పందం చేయకుండా నిర్లక్ష్యం కొనసాగుతోందని తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ తెలిపారు. పట్టణంలోని సివిల్ సప్లై హమాలీ గోదాము ఆవరణలో డివిజన్ అధ్యక్షుడు కొత్తగట్టు నర్సింగం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశానికి మునీశ్వర్ అతిథిగా హాజరై మాట్లాడారు. సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు, అధికారుల నడుమ కూలి రేట్లపై రెండేళ్లకోసారి ఒప్పందం చేసుకోవడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. 2023 డిసెంబర్‌తో గత ఒప్పంద కాలం ముగిసిందని, రేట్ల పెంచుతూ ఒప్పందాన్ని పునరుద్ధరించాలని కమిషనర్‌ను ఈ ఏడాది జనవరిలో కమిషనర్‌కు వినతిపత్రం అందించామని తెలిపారు. ఆర్నెళ్లు గడచినా స్పందించడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే కొత్తగా ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న హైదరాబాద్‌లోని సివిల్ సప్లై భవన్ ఎదుట తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. తొలుత గోదాము ఎదుట నిరసన తెలిపారు. సమావేశంలో నాయకులు రాయరాకుల సతీశ్, కె.మల్లయ్య, ఎం.మహేందర్, ఎం.రవి, ఐలయ్య, జి.కుమారస్వామి, టి.రామన్న, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

'బ్యాంకు మిత్ర' ప్రారంభం



గీసుకొండ: మండలంలోని మచ్చాపూర్‌లో ఏపీజీవీ బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం బ్యాంకు మిత్ర కేంద్రాన్ని బ్రాంచ్ మేనేజర్ స్రవంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డిపాజిట్ చేయవచ్చని, రూ.50 వేల లోపు విత్‌డ్రా చేసుకోవచ్చని, పాస్‌బుక్ ప్రింట్ తీసుకోవచ్చన్నారు. చానల్ మేనేజర్ నర్సింహ, బ్యాంకు మిత్ర వినయ్‌కుమార్, లక్క అశోక్, రవి, ఆగయ్య పాల్గొన్నారు.

సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక కీలకం

● ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్

నర్సంపేట : కౌలు రైతుల సంక్షేమం కోసం సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక తయారు చేయడం కీలకమని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్ స్పష్టం చేశారు. పట్టణంలోని ఓంకార్ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు వసుకుల మట్టయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశానికి అతిథిగా రమేశ్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఖరీఫ్ పనులు ప్రారంభమై రైతులు విత్తనాలు విత్తడానికి సిద్ధమవుతున్నా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ రైతులకు విత్తనాలు, ఎరువులు, రుణాలు, యంత్రాలు సమకూర్చలేదని విమర్శించారు. మరోవైపు విత్తన కంపెనీల యజమాన్యాలు, వ్యాపారులు, ప్రభుత్వం, అధికారులు రైతులకు విత్తనాలు సరఫరా చేయడంలో దృష్టి పెట్టడం లేదన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి ఏ పంట వేయాలో రైతులకు అవగాహన కల్పించడంలోనూ వ్యవసాయ శాఖ శ్రద్ధ చూపించడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. రైతులకు బ్యాంకులో స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇచ్చేలా బ్యాంకులకు దిశానిర్దేశం చేయాల్సి ఉందన్నారు. కౌలు రైతులు పంట రుణాలు, ప్రభుత్వ పథకాలు వర్తించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సమగ్ర భూసర్వే నిర్వహించి రైతుల ఆధీనంలోని భూములను రికార్డుల్లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని, అక్రమణకు గురైన ప్రభుత్వ, చెరువు శిఖం భూములను గుర్తించి రక్షించాలని, రైతుల సమస్యల పరిష్కారం కోసం సమగ్ర వ్యవసాయ పంటల రుణ ప్రణాళిక తక్షణమే ప్రకటించాలని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య, కుసుంబ బాబురావు, మహ్మద్ ఇస్మాయిల్, మోహన్, మానయ్య, వెంకటయ్య, కిషన్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం



దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ

చెన్నారావుపేట : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని ఎంపీపీ బాదావత్ విజేందర్, ఎంఈఓ రత్నమాల కోరారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో హెచ్ఎంలకు ఎంపీడీఓ గోవిందరావు, ఎంఈఓ రత్నమాల, ఎంపీపీ విజేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ విజేందర్, ఎంఈఓ రత్నమాల మాట్లాడారు. విద్యార్థులకు స్కూలు తెరిచిన రోజే పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం ఈశ్వరయ్య, హెచ్ఎం రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, భద్రయ్య, సురేందర్‌గౌడ్, కొంరయ్య, యాకయ్య, కట్ట స్వామి, అనిల్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

'వాకర్స్' కార్యవర్గం ఎన్నిక

నర్సంపేట : పట్టణంలోని వరంగల్ రోడ్డు వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ పానుగోటి గోపాల్, వేములపల్లి సుబ్బారావు, అధ్యక్షుడిగా నాగిశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మోతె ఇంద్రసేనారెడ్డి, కోశాధికారిగా డాక్టర్ పెండెం భాస్కర్, సభ్యులుగా వెంకట్, రాంరాజ్, భాస్కర్‌రెడ్డి, సురేశ్, శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడారు. నడక శారీరక, మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పారు. గౌరవ అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో సభ్యులు రవికృష్ణ, వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో ఒకరి అరెస్ట్

దుగ్గొండి: ఇంటిపై దాడి చేసిన ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్సై జక్కుల పరమేశ్ శుక్రవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. చాపలబండకు చెందిన పరికి కట్టయ్య గురువారం గిర్నిబావి గ్రామ ప్రధాన రహదారిపై ఇనుప రాడు పట్టుకుని ప్రజలను భయభ్రాంతుకు గురిచేశాడు. ఇంటిలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరికి కట్టయ్యను నర్సంపేట కోర్టులో శుక్రవారం హాజరుపరచగా మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

'దోస్త్' రెండో విడత ప్రారంభం

నర్సంపేట : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో దోస్త్ రెండో విడత ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, దోస్త్ సెంటర్ చైర్మన్ డాక్టర్ నవీన్ మాట్లాడారు. మొదటి విడతలో రిజిస్ట్రేషన్ చేసుకోని, రిజిస్ట్రేషన్ చేసుకొని సీటు పొందని విద్యార్థులు ఈనెల 6 నుంచి 13వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, 14 వరకు వెబ్ ఆప్షన్స్ ఇవ్వవచ్చని తెలిపారు. ఈనెల 18న సీట్ల కేటాయింపు ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ శ్రీనాథ్, కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణచందర్ సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తతతో అగ్నిప్రమాదాల నివారణ

ఖానాపురం : ప్రజలు అప్రమత్తంగా ఉంటే అగ్నిప్రమాదాలను నివారించొచ్చని ఎస్ఎఫ్ఓ జైపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బుధరావుపేట శివారులోని రైస్‌మిల్లులో అగ్నిప్రమాదాల నివారణపై శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.

నాణ్యత తప్పనిసరి

ఖానాపురం : ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి అని అమ్మ ఆదర్శ పాఠశాలల మండల స్పెషల్ ఆఫీసర్ అశోక్‌కుమార్ తెలిపారు. మండలంలోని దబ్బీర్‌పేట, అశోక్‌నగర్, పర్శతండ, చిలుకమ్మనగర్‌ల్లోని పాఠశాలల్లో చేపట్టిన పనులను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నాణ్యతాలోపిస్తే చర్యలు తప్పవన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని చెప్పారు. పాఠశాలల ప్రారంభం నాటికి పనులు పూర్తి కావాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ శోభన్‌బాబు, పంచాయతీ కార్యదర్శి సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ఉల్లంఘన

నర్సంపేట : నర్సంపేటలో మాంటిస్సోరి, మచ్చాపూర్‌లోని ప్రగతి హైస్కూల్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లఘిస్తున్నాయని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ తెలిపారు. ఆ స్కూళ్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నరేశ్ ఆధ్వర్యంలోని బృందం విద్యాశాఖ అధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, వినోద్, రఘు, శ్రీధర్, మురళీకృష్ణ, రవీందర్, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దచెరువు తూముకు మరమ్మతు చేయాలి

పర్వతగిరి : మండల కేంద్రంలోని పెద్ద చెరువు రిజర్వాయర్ తూములకు మరమ్మతు చేయాలని రైతులు బొట్ల వెంకన్న, జయమ్మ, కాసర్ల ప్రభాకర్, బొట్ల పుష్పమ్మ, సింగారపు యాకయ్య, చేరాలు, దర్గయ్య, కనుకరాజు కోరారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు రిజర్వాయర్ వద్ద పర్వతగిరికి చెందిన రైతులు శుక్రవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తూములను సరిచేసి వానాకాలం పంటలు పండించుకునేలా చూడాలని, తూము నుంచి పోలుకమ్మ చెరువు వరకు సీసీతో కాల్వ నిర్మించాలని కోరారు.

పాలకులు విఫలం

రాయపర్తి (వర్ధన్నపేట) : రైతుల, వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఏఐపీకేసీ రాష్ట్ర నాయకుడు చిర్ర సూరి తెలిపారు. రైతుల, వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆయన ఆధ్వర్యంలోని బృందం తహసీల్దార్ వీరారెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేసింది. అనంతరం సూరి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మైదం పాణి, గబ్బెట యాకయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

రాయపర్తి (వర్ధన్నపేట) : సమాజంలోని ప్రతీఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని డీఆర్డీఏ ఇల్లంద క్లస్టర్ కోఆర్డినేటర్ గోలి కొంరయ్య కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్పరపల్లి,లో వరంగల్ ప్రధాన రహదారిపై గ్రామైఖ్య సంఘాలతో కలిసి శుక్రవారం మొక్కలు నాటారు. అనంతరం మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం వేణు, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చైర్‌పర్సన్లు కల్ల రజిత, దాడి భవాని, వీఓ ప్రతినిధులు అనిత, యాకలక్ష్మి, సునీత, సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్ భిక్షపతి, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

కడారిగూడెంలో..

మండలంలోని కడారిగూడెంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సంధ్య, సిబ్బంది కంజర్ల రంజిత్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.